నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, అక్టోబర్ 6: కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నిర్మాణం పూర్తయిన తహసీల్దార్ కార్యాలయాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని గదులు, ఫర్నిచర్‌ను, తదితర సౌకర్యాల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోమవారం మధ్యాహ్నం తహసీల్దార్ కార్యాలయాన్ని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ మల్లురవి ప్రారంభించనున్నరని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ ముంతాజ్, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్యానాయక్ నాయకులు రాములు, భాస్కర్‌రెడ్డి, చందోజీ, జహంగీర్ అలీ, జహంగీర్ బాబా, మల్లేశ్, రామచందర్, షాబుద్దీన్, రమేశ్, రాజేశ్, దయాకర్, యాదయ్య ఉన్నారు.

పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీటీసీ జ్యోతిఅరవింద్‌నాయక్

యాచారం, అక్టోబర్ 6: మండలంలోని మంథన్‌గౌరెల్లి పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మాజీ ఎంపీటీసీ కొర్ర జ్యోతీఅరవింద్‌నాయక్ దసరా పండుగ సందర్భంగా తన సొంత ఖర్చులతో దుస్తులను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రమావత్ శ్రీను, మోత్యానాయక్, రమావత్ రాములు, మోతీలాల్, సత్యానంద్, పంతూనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

పండుగకు ఊరెళ్తున్నారా..

ఇల్లు భద్రం..

దొంగతనాల నివారణకు పోలీసుల ప్రత్యేక సూచనలు..

తాళం వేసి వెళ్లేవారు పోలీసులకు సమాచారమివ్వండి : ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీరాజు

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 6 : దసరా పండుగకు ప్రభుత్వం సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ఎక్కువగా బంధువుల ఇళ్లు, స్వగ్రామాలు, విహార యాత్రలకు వెళ్తుంటారు. వీళ్ల ఇళ్లనే టార్గెట్‌గా చేసుకని అక్రమార్కులు రెచ్చిపోతుంటారు. అందినకాడికి దండుకుని పరారవుతుంటారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని పోలీసు అధికారులు ప్రత్యేక సూచనలు, సలహాలు చేస్తున్నారు. ముఖ్యంగా పిల్లల చదువులు, ఉద్యోగాల కోసం నగరంతో పాటు నగరశివారులల్లో నివాసముంటున్న ప్రజలు దసరా పండుగ సందర్భంగా గ్రామాలకు వెళ్తుంటారు. ఇలాంటి సమయంలో ప్రజలు సరైన జాగ్రత్తలు పాటించటంతో పాటు గ్రామాలకు వెళ్లేవారు పోలీసులకు సమాచారమివ్వాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీరాజు తెలిపారు.

తాళాలు వేసిన ఇండ్లే టార్గెట్..

అంతర్రాష్ట్ర దొంగలు, ఇతర జిల్లాలకు చెందినవారు అనువైన ప్రాంతాన్ని ఎంచుకుంటున్నారు. ఎక్కువగా శివారు కాలనీలు, తాళాలు వేసిన ఇల్లే లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రెక్కీ నిర్వహించి రాత్రివేళ దోపిడీలకు పాల్పడుతుంటారు. పండుగపూట గ్రామాలకు వెళ్లేవారి ఇండ్లనే టార్గెట్‌గా చేసుకుని ఇంట్లో ఉన్న నగదు, నగలు దోచుకెళ్తున్న ఘటనలు పెద్ద ఎత్తున చూస్తున్నాం.

పండుగకు ఊరెళ్లేవారికి పోలీసుల ప్రత్యేక సూచనలు..

- సెలవులకు ఊరుకెళ్లేవారు కుటుంబ సభ్యుల్లో ఒకరు ఇంట్లో ఉండేలా చూసుకోవాలి.
- సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకుని వాటిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలి.
- ఊరెళ్లే ముందు ఇంటి ఆవరణలో లైట్లు వేసి ఉంచాలి. డోర్‌కు తాళం వేసి కర్టెన్ వేయాలి.
- సోషల్ మీడియాలో మీరు ఊరెళ్లే విషయం పోస్టు చేయటం మంచిదికాదు.
- నమ్మకమైన వ్యక్తిని ఇంటికి వాచ్‌మన్‌గా పెట్టుకోవాలి.
- బంగారు, వెండి ఆభరణాలు, నగదు ఉంటే బ్యాంకు లాకర్లల్లో భద్రపర్చుకోవాలి.
- ఇంటికి తాళం వేసి వెళ్లేవారు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారమివ్వాలి.
- సెంట్రల్ లాకింగ్‌సిస్టం తాళాలు అమర్చుకోవటం మంచిది.
- ఇంటి ఎదుట చెత్త, న్యూస్ పేపర్స్, పాల ప్యాకెట్లు జమకాకుండా చూసుకోవాలి.
- పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించండని చెప్పటం మర్చిపోవద్దు.
- వాహనాలకు తాళం వేయాలి. బైకులకు చైన్‌తో కూడిన లాక్ వేయటం మంచిది.
- అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే 100కు డయల్ చేయాలి.

జాగ్రత్తలు పాటించాలి

దసరా పండుగ సందర్భంగా తమ స్వగ్రామాలు, బంధువుల ఇండ్లకు వెళ్లేవారు సరైన జాగ్రత్తలు పాటించాలి. ప్రతి ఇంట్లో విధిగా సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. విలువైన ఆభరణాలు, నగదు ఇంట్లో ఉంచుకోవద్దు. బ్యాంకుల్లో భద్రపర్చుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. లేదంటే 100కు కాల్ చేయాలి. ముఖ్యంగా పండుగపూట ఊరెళ్లేవారు వారు స్థానిక పోలీస్‌స్టేషన్లల్లో సమాచారమివ్వాలి.

- కేవీపీ రాజు, ఇబ్రహీంపట్నం ఏసీపీ

సాయినాథ్ కాలనీ కార్యవర్గం

తుర్కయాంజాల్, అక్టోబర్ 6 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ సాయినాథ్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం సమావేశంలో ఎన్నుకున్నారు. కాలనీ నూతన అధ్యక్షుడిగా జటావత్ నాగేందర్, కార్యదర్శిగా మల్లారెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా పరమేశ్ నేత, కార్యనిర్వాహక అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు చక్రపాణి, బిచ్చానాయక్, రఘువీర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా రామకృష్ణ, రాకేశ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులు జగన్మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకట్రావ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నారాయణ, సనత్‌రెడ్డి, మహిళా కన్వీనర్‌గా రత్నమాల, కోశాధికారి సాంబయ్య, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నాగార్జున హిల్స్ కాలనీ..

బడంగ్‌పేట ,అక్టోబర్ 6: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాగార్జున హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం ఆదివారం నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా గణేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నవీన్ కుమార్, కోశాధికారిగా రాముతో పాటు 15 మంది కార్యవర్గ సభ్యుల ను ఎన్నుకున్నారు. కాలనీ సమస్యల పై చర్చించారు.

చేవెళ్ల మండల ప్రత్యేక అధికారిగా గోపీకృష్ణ బాధ్యతల స్వీకరణ

చేవెళ్లటౌన్, అక్టోబర్ 6 : చేవెళ్ల మండల ప్రత్యేక అధికారిగా సివిల్ సప్లై రంగారెడ్డి జిల్లా మేనేజర్ గోపికృష్ణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గతంలో చేవెళ్ల మండల ప్రత్యేకాధికారిగా ఉన్న సివిల్ సప్లై జిల్లా అధికారి విజయలక్ష్మి ప్రమోషన్‌పై బదిలీ కావడంతో ఆమె స్థానంలో గోపీకృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి గోపీకృష్ణను ఎంపీడీవో హిమబిందు, ఎంపీవో విఠలేశ్వర్ జీ, సూపరింటెండెంట్, టైపిస్ట్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మహ్మదిగౌస్, రాజు, శోభ సన్మానించారు.

గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌గా మధుసూదన్‌రెడ్డి

షాబాద్, అక్టోబర్ 6: మండలంలోని అప్పల్లిగూడ గ్రామానికి చెందిన ఎలుగంటి మధుసూదన్‌రెడ్డిని గ్రంథాలయ సంస్థ రంగారెడ్డిజిల్లా చైర్మన్‌గా నియమిస్తూ ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ముగ్గురికి తీవ్రగాయాలు

భాస్కర్ (ఫైల్)

యాచారం, అక్టోబర్6: ఆటోను లారీ ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి జరిగింది. సీఐ శంకర్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం..నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని వేంకటేశ్వరనగర్ కాలనీకి చెందిన కూరగాయల వ్యాపారులు నల్గొండ జిల్లా గట్టుపల మండల కేంద్రంలో జరిగే సంతలో కూరగాయలు అమ్ముకొని ఆటోలో తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా, మాల్ పెట్రోల్ బంక్ వద్దకు రాగానే ఎదురుగా మర్రిగూడ వైపు వస్తున్న లారీ ఆటోను ఢీకొట్టింది. ప్రమాదంలో నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరనగర్ కాలనీకి చెందిన కూరగాయల వ్యాపారి గున్నాల భాస్కర్ (42) అక్కడికక్కడే మృతి చెందగా, అదే కాలనీకి చెందిన కూరగాయాల వ్యాపారులు వెంకటమ్మ, జయమ్మలతో పాటుగా ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భాస్కర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తల్లీకుమార్తె అదృశ్యం

స్వప్న (ఫైల్)

మొయినాబాద్, అక్టోబర్ 6 : వివాహిత తన కూతురుతో అదృశ్యమైన ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్దమంగళారం గ్రామానికి చెందిన మొగుట్టం సంజయ్ తన భార్య స్వప్న మొయినాబాద్‌లోని ఓ హోటల్‌లో హౌస్ కీపింగ్ పనులు చేస్తుంది. ప్రతి రోజూ మాదిరిగానే శనివారం ఏడాది వయసున్న తన బిడ్డతో పనులకు వెళ్లింది. సాయంత్రం 7 గంటలకు సంజయ్ తన భార్యను తీసుకు రావడానికి హోటల్ వద్దకు వెళ్లాడు. హైదరాబాద్‌లో ఉన్న తమ బాబాయి ఇంటికి వెళ్తున్నానని తన కూతురుతో పాటు సాయంత్రం 6:40 గంటలకే వెళ్లిందని హోటల్ యజమాని చెప్పారు. దీంతో సంజయ్ బంధువులు, చుట్టుపక్కల వారిని అడిగినా తన భార్య ఆచూకీ లభించకపోవడంతో సంజయ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు పూజలు

ఆమనగల్లు మార్కండేయ దేవాలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

షాద్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలోని అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పెద్దఅంబర్‌పేటలో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు

ఆయా నియోజవర్గాల్లోని గ్రామాలు, పట్టణాల్లో వైభవంగా శరన్నవరాత్రులు కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా ఆలయాల్లో ఉదయం నుంచి కుంకుమార్చన, కలశపూజలు, హోమాలు నిర్వహించారు. పలు ఆలయాల్లో ప్రజాప్రతినిధులు అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

-న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట అంబ భవానీమాత అమ్మవారికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

మొయినాబాద్‌లోని సురంగల్ గ్రామంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

షాద్‌నగర్‌లో..

ఫరూఖ్‌నగర్ మండలంలో..

యాచారం మండలంలోని నందివనపర్తిలో..

తుర్కయాంజాల్‌లో..

దేశ సంస్కృతీసంప్రదాయాలను చాటిచెప్పాలి

ప్రవచనాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త భాస్కర యోగి

చేవెళ్లటౌన్, అక్టోబర్ 6: తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలు చదివించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డా.భాస్కర యోగి అన్నారు. హిందూ ధార్మిక సమితి చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో శ్రీ మద్రామాయణ ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 10 వరకు జరగనున్న ప్రవచనాన్ని బాల రామాయణంతోప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలన్నింటిలో భారత చరిత్ర ఎంతో ప్రాచీనమైనదని తెలిపారు. అనేక దేశాల చరిత్రలు కాలగర్భంలో కలిసిపోయినప్పటికీ భారత చరిత్ర మాత్రం ఇప్పటికీ వర్ధిల్లుతుందని తెలిపారు. దేశ సంస్కృతీసంప్రదాయాలను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

హిందుకు సన్మానం..

జాతీయస్థాయిలో నిర్వహించే నీట్ పరీక్షలో ప్రతిభ చాటి ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడికల్ ఫ్రీ సీటు సాధించిన విద్యార్థిని హిందు, తల్లిదండ్రులకు హిందూ ధార్మిక సమితి ఆధ్వర్యంలో సన్మానించి అభినందించారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు

చేవెళ్లటౌన్, అక్టోబర్ 6 : చేవెళ్ల గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడి కూతురు కాళోజీ కళాశాలలో ఎంబీబీఎస్ ఉచిత సీటు సాధించడంతో చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థిని హిందు తండ్రి సాయన్నను సన్మానించారు. ఈ సందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంబీబీఎస్ ఉచిత సీటు సాధించి చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించిందని తెలిపారు. విద్యార్థిని హిందు స్టేషనరీ ఖర్చుల కోసం రూ.10వేలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు రాములు, కోర్టు యాదయ్య, జంగయ్య పాల్గొన్నారు.

లక్ష్మీవేంకటేశ్వర స్వామికి పూజలు

చేవెళ్లటౌన్, అక్టోబర్ 6 : దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో నాల్గో రోజు ఆదివారం స్వామి వారికి పూజలు చేశారు. రాత్రి స్వామి వారిని హంసవాహనంపై భక్తులు ఊరేగించారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

గ్రామంలో సమస్యలు పరిష్కరించండి

మాడ్గుల, అక్టోబర్ 6: మాడ్గుల మండల పరిధిలోని నల్లచెరువు గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు జగన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్లు, అంతర్గత మరుగుకాల్వల నిర్మాణాలు చేపట్టాలని వారు పేర్కొన్నారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు జగన్ తెలిపారు. అనంతరం అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి, పీసీబీ సభ్యుడు ఠాగూర్ బాలాజీసింగ్‌లను ఘనంగా సన్మానించారు. వారి వెంట వెంకట్‌రెడ్డి, మల్లయ్య, కరుణాకర్ ఉన్నారు.

ప్రతి ఆలయ ఆవరణలో జమ్మి చెట్టు

జమ్మిచెట్టు నాటుతున్న రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మా రెడ్డి

కడ్తాల్, అక్టోబర్ 6 : గ్రీన్ ఇండియా చాలెంజ్ ఆధ్వర్యంలో మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ మొదలు పెట్టిన ప్రతి దేవాలయం ఆవరణలో జమ్మిచెట్టు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మైసిగండి, రామాలయం ఆలయాల ఆవరణలో జమ్మిచెట్టును ఆలయ ఫౌండర్ ట్రస్టీ లక్ష్మీ శిరోలిపంతూ నాయక్, ఈవో స్నేహలత, మాజీ సర్పంచ్ తులసీరామ్‌తో కలిసి రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి వేద పండితులు నాటారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు హిందూ సంస్కృతీసంప్రదాయాలతో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న జమ్మిచెట్టును ప్రతి దేవాలయ ఆవరణలో నాటాలనే సంకల్పంతో మొదలుపెట్టిన ఈ కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా బ్రహ్మాండంగా చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, గ్రీన్ ఇండియా చాలెంజ్ కో ఆర్డినేటర్లు సతీష్, రాజు, మాజీ వార్డు సభ్యులు రామ్‌దాస్, మహేశ్, బాచిరెడ్డి అశోక్‌రెడ్డి, ఆలయసిబ్బంది ఉన్నారు.

ఘనంగా బొడ్రాయి పండుగ

బోనాలతో వెళ్తున్న గ్రామస్తులు

కడ్తాల్, అక్టోబర్ 6: మండల కేంద్రంలోని గానుగుమార్లతండా పంచాయతీ పరిధిలోని కానుగుబాయితండాలో ఆదివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వెళ్లి బొడ్రాయి వద్దకు చేరుకుని అభిషేకం చేశారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి బిక్యానాయక్, మాజీ ఉప సర్పంచ్ శారదాపాండు, గ్రామస్తులు నర్సింగ్, శ్రీను, లక్ష్మణ్, రాజు, వినోద్, జాన్యానాయక్, దేవుల, రతన్, రాజు, సేవ్య, వెంకటేశ్, శ్రీను, చందర్, వినోద్, గోపి, బాలు, హర్య, సురేశ్, నాగార్జున్, లచ్చు, రవి, శంకర్, శ్రీకాంత్, సిద్ధు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీహోమం

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆదివారం పోచమ్మ ఆలయ ప్రాంగణంలో గణపతి, లక్ష్మీహోమం పోచమాంబిక దేవి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు అమ్మవారికి పూజలు చేశారు.

- ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 6 :

మాల కాటికాపరుల సంక్షేమ సంఘం కార్యవర్గం

కందుకూరు, అక్టోబర్ 6 : మాల కాటికాపరుల సంక్షేమం సంఘం మండల కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు రాష్ట్ర నాయకుడు గాదె సత్తయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మం డల అధ్యక్షుడిగా తిరుగమల్ల నర్సింహ, ఉపాధ్యక్షుడిగా వేముల మహేశ్, ప్రధాన కార్యదర్శిగా గాదె చెన్నయ్య, కోశాధికారులుగా గాదె శేఖర్, ప్రశాంత్, గౌరవ అధ్యక్షులుగా లక్ష్మయ్య, రాఘువులు, కార్యదర్శులుగా కరుణాకర్, సుధాకర్, చెన్నయ్య, దానయ్య, వీరయ్య, సహాయ కార్యదర్శులుగా మండల రాజు, పరశురామ్, మహేందర్, రాములు, సభ్యులుగా చెన్న య్య, మల్లేశ్, శ్రీకాంత్ ఎంపికయ్యారు.